# జడ్జీల నియామకంపై ప్రతిష్టంభన

- సుప్రీంకోర్టు అభ్యంతరం చెప్పిన ప్రతిపాదనలను కొనసాగించిన కేంద్రం
- కొలీజియం మళ్లీ తిరస్కరించే అవకాశం

**దిల్లీ:** న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. విధివిధానాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సవరించిన ముసాయిదాను ఆగస్టు 3న సుప్రీంకోర్టుకు సమర్పించింది. సుప్రీంకోర్టు అభ్యంతరం చెప్పిన కొన్ని అంశాలను సవరించిన ముసాయిదాలోనూ కేంద్రం ప్రస్తావించింది. దాంతో న్యాయమూర్తుల నియామకాల మార్గదర్శకాలకు సుప్రీంకోర్టు ఆమోదముద్ర పడేది అనుమానంగా మారింది. సవరించిన ముసాయిదాపై నిర్ణయానికి సుప్రీంకోర్టు కొలీజియం త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో కొలీజియం పాత అభ్యంతరాలను పునరుద్ఘాటిస్తుందని భావిస్తున్నారు.

## వివాదాస్పద ప్రతిపాదనలు

★ న్యాయమూర్తిగా కొలీజియం ప్రతిపాదించిన ఏ పేరునైనా దేశ భద్రత, ప్రజాప్రయోజనాల కారణంతో తిరస్కరించే అధికారం తనకు ఉండాలని ప్రభుత్వం అంటోంది.

★ న్యాయమూర్తుల నియామకానికి వచ్చే దరఖాస్తుల తనిఖీకి పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తానంటోంది. వడపోత తర్వాతే దరఖాస్తులు కొలీజియానికి చేరతాయి. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ వడపోత కమిటీ ఉండాల్సిందేనంటోంది. కావాలంటే వడపోత కమిటీలో ఎవరుండాలనేది కొలీజియం నిర్ణయించుకోవచ్చని చెబుతోంది.

గత మేలో పై రెండు ప్రతిపాదనలనే కొలీజియం ఏకగ్రీవంగా తిరస్కరించింది. ఇలా చేయడం న్యాయవ్యవస్థ పని విధానంలో జోక్యమే అవుతుందని స్పష్టం చేసింది. తిరిగి ఆ రెండు ప్రతిపాదనలు సవరించిన ముసాయిదాలోనూ వచ్చాయి.

మార్చిలో రూపొందించిన తొలి ముసాయిదాలో ప్రభుత్వం... తాను(సర్కారు) తిరస్కరించిన పేర్లను తిరిగి ప్రతిపాదించే అధికారం కొలీజియానికి ఉండకూడదని పేర్కొంది. తాజా ముసాయిదాలో... ఎందుకు తిరస్కరించామో కొలీజియానికి కారణాలు వివరిస్తామని చెప్పింది.

**సుప్రీం గరంగరం:** సవరించిన విధానపత్రంపై ప్రతిష్టంభన ఏర్పడిన నేపథ్యంలోనే శుక్రవారం సుప్రీంకోర్టు తీ
హెచ్చరిక పంపింది. న్యాయమూర్తుల బదిలీలు, న
న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి తన
యాన్ని కేంద్రం అమలు చేయకపోవడంతో న్యా
అందించే వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి ఏర్పడ
ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకుర్ నేతృత్వంలోని
సనం వ్యాఖ్యానించింది. ప్రతిష్టంభనను సహించేది
హెచ్చరించింది. ఆగస్టు మూడున సుప్రీంకోర్టు ప్ర
న్యాయమూర్తికి కేంద్ర ప్రభుత్వం రాసిన లేఖలో న్యాయ
ర్తుల పదోన్నతికి సీనియారిటీనే ప్రధాన ప్రాతిపదికగా
కోవడానికి అభ్యంతరం లేదని చెప్పింది. అంతకుప
ముసాయిదాలో ప్రతిభ ఆధారంగా పదోన్నతులు ఉం
ప్రభుత్వం ప్రతిపాదించింది.

## భాజపా న్యాయమూర్తులు కావాలా?

కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆప్ అధినేత, దిల్లీ ముఖ్య
అరవింద్ కేజ్రీవాల్ తప్పుబట్టారు. భాజపా న్యాయవాద
న్యాయమూర్తులుగా నియమించుకుంటారా? అని
చారు. మొత్తం న్యాయవ్యవస్థ పని విధానాన్నే స్తంభి
యడం దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించారు.